**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.14.06.2018.**

# పర్సు దొంగతనం కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

***వారి వద్ద నుండి సుమారు 12 కాసుల దొంగిలించిన చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.14.06.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు ఒన్‌టౌన్ శివాలయం వీధిలో దొంగిలించిన వస్తువులను అమ్ముటకు ప్రయత్నిస్తున్న ఒక మగ మనిషి మరియు ఒక మహిళను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో వీరు రోడ్డుమీద ఒక ఆడ మహిళ చేతిలోంచి పడిపోయిన బంగారు వస్తువులు కలిగిన పర్సును చూచి ఆమెకు చెప్పకుండా ఎవరి కంటాపడకుండా దుర్భుద్ధితో ఆ పర్సుని దొంగిలించి నట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు 12 కాసుల బంగారపు వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>**

1) విజయవాడ, డోర్నకల్ రోడ్డుకు చెందిన గడ్డమనుగు నరశింహారావు(75)

2) విజయవాడ, సింగ్‌నగర్‌కు చెందిన గంటా వెంకటమ్మ(46)

విచారణలో...పై నిందితులు విజయవాడ బీసెంట్ రోడ్డు, పెద్ది బొట్ల వారి వీధిలో గడ్డమనుగు నరశింహారావు టైలరింగ్ మరియు గంటా వెంకటమ్మ తోపుడు బండిపై సిగరేట్లు అమ్ముతారు. ది.23.03.2018వ తేది బీసెంట్ రోడ్డు, పెద్ది బొట్ల వారి వీధిలో ఒక మహిళ తన చేతిలోని పర్సులో బంగారు వస్తువులు పెట్టి దానిని జారవిడుచుకోగా దానిని చూచిన ఇద్దరు నిందితులు ఆమెకు చెప్పకుండా ఎవరి కంటా పడకుండా దుర్భుద్ధితో దొంగలించి చూడగా దానిలో ఒక నల్లపూసల గొలుసు, ఒక బంగారపు హారము ఉండటం గమనించి వాటిని ఇద్దరు పంచుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన దొంగతనానికి సంబంధించి గవర్నర్ పేట పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసు వారికి ఈ కేసును అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో సిసిఎస్ పోలీసులు ది.14.06.2018న విజయవాడ, ఒన్‌టౌన్, శివాలయం వీధిలో పై నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు 12 కాసుల బంగారపు వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>ప్రజలకు సూచన:</u>**

ప్రజలు తనది కాని వస్తువును దొరికిన ఎడలా వెంటనే పోలీసువారికి అప్పగించడంగాని లేదా సమాచారం ఇవ్వడం చేయాలి అలా కాకుండా దురిద్దేశ్యంతో దొంగిలించిన ఎడలా వారిని చట్టరిత్యా శిక్షించడం జరుగుతుంది.

-- xx --